కొండచిలువలు పట్టివేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు ఎస్సీ కాలనీ సమీపంలో సంచరిస్తున్న రెండు కొండచిలువలను గురువారం స్నేక్ రెస్ క్యూవర్ ఎస్కే నిరంజన్ పట్టుకొని అడవిలో వదిలి వేశారు. వివరాల్లోకి వెళితే వేంపాడు ఎస్సీ కాలనీ సమీపంలో గత వారం రోజుల నుండి సంచరిస్తున్న కొండచిలువల విషయమై గురువారం అటవీ శాఖ అధికారి పూజ అమర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో సమాచారం అందుకున్న అధికారులు స్నేక్ రెస్ క్యువర్ లతో కలిసి రెండు కొండచిలువను పట్టుకొని గోతంలో బంధించి అడవిలో వదిలి వేస్తామన్నారు. దీంతో ఎంతో కాలంగా పాముల భయంతో ఇబ్బందులు పడుతూ భయాందోళన చెందుతున్న ప్రజలకు ఊరటనిచ్చినట్లయ్యింది. అటవీ శాఖ అధికారులకు ఎస్సీ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

భగత్‌సింగ్ కాలనీ వాసులకు క్రిస్మస్ కానుక

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ వాసులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కానుకలు అందజేశారు. గత పది సంవత్సరాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. దూదేకుల మస్తానయ్య ఆధ్వర్యంలో 100 మంది క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ హర్షిత బాబి, 16వ వార్డు ఇన్‌చార్జి చల్లగాలి విద్యాసాగర్, మార్కాపురం పట్టణ టిడిపి నాయకులు మాకం అబ్రహం, వార్డు టిడిపి నాయకులు శివకుమార్, కాయకాకుల తిరుపతయ్య యాదవ్, అల్లూరయ్య, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చెంచయ్య సేవలు మరువలేనిది

విశాలాంధ్ర-టంగుటూరు : జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పోతుల చెంచయ్య సేవలు మరువలేనివని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం పోతుల చెంచయ్య 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. టంగుటూరు బస్టాండ్ సెంటర్‌లో పోతల చెంచయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాగుంట శ్రీనివాసులురెడ్డి, పోతుల రామారావు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్నలు పోతుల చెంతయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ రోడ్డులోని దుస్తుల దుకాణం, వాషింగ్ మిషన్ దుకాణాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన ఎరుషలేం ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని పలు చర్చిలలో క్రిస్మస్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. టంగుటూరులోని నూతన ఎరుషలేం ప్రార్థన మందిరంలో దైవజనులు ప్రసంగిస్తూ క్రిస్మస్ అనగా క్రీస్తును ఆరాధించుకోవడమన్నారు. ప్రేమ దయ కరుణా కలిగి క్రీస్తు యేసు చూపిన ప్రేమను చూపించాలని విశ్వాసులకు సంఘ పెద్దలు తెలియజేశారు. నూతన ఎరుషలేము క్రైస్తవ ప్రార్థన మందిరంతోపాటు పలు చర్చిలలో క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకుంటూ మంచి సందేశం విని ఆనంద భరితులయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు సంఘ పెద్దలు పాస్టర్లు పాల్గొని క్రిస్మస్ కేసులు కట్ చేశారు. అనంతరం విశ్వాసులకు ఫలహారం పంచిపెట్టారు.

వాజ్‌పేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-టంగుటూరు : బిజెపి టంగుటూరు మండల మాజీ అధ్యక్షుడు బెల్లం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్వచ్ఛభారత్ చేపట్టి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సీహెచ్ సురేష్ బాబు, బెల్లం కోటేశ్వరావు, బెల్లం ప్రసాద్, మల్లవర కృష్ణారెడ్డి, గుమ్మడి బ్రహ్మయ్య, మల్లెలు చెంచయ్య, ఈదర కోదండమ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాన్ - ఆధార్ త్వరగా లింక్ చేసుకోండి

విశాలాంధ్ర - పొదిలి : పాన్-ఆధార్ త్వరగా లింక్ చేసుకోవాలని ఆధార్ కేంద్రాల వారు తెలిపారు. పాన్ ఆధార్ లింక్ చేసుకునేందుకు గడువు ఈ నెల 31 తో ముగియనుందని తెలిపారు. ఆ తరువాత లింక్ చేసుకోవాలంటే ఫైన్ తో ఉంటుందని తెలిపారు . దీంతో ఐటీ కి ఇబ్బందులు ఉంటాయని , అందుకు త్వరగా ఆధార్ పాన్ లింక్ చేసుకోవాలని తెలియజేశారు.

ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా షాహిద్ నియామకం

విశాలాంధ్ర - పొదిలి: ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పొదిలికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, ఎస్. కె. షాహిద్ ను నియమించిన సందర్భంగా ఆయనకు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని షాహిద్ తెలియజేశారు.

క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన అంజిరెడ్డి

విశాలాంధ్ర - పొదిలి : క్రిస్టమస్ సందర్భంగా క్రైస్తవ సోదరులందరికీ ప్రత్యేకంగా క్రిస్టమస్ శుభాకాంక్షలను పొదిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోర్నాల అంజిరెడ్డి తెలిపారు. పొదిలి మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ ఏసుప్రభు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

చీరలు పంపిణీ చేసిన ఆకుపాటి

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : క్రిస్మస్ పండగను పురస్కరించుకొని మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్ జాతీయ రహదారి సమీపంలో గల ది పెంతెకోస్తు మిషన్ చర్చిలో గురువారం క్రిస్టియన్ సోదరీమణులకు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆగుపాటి వెంకటేష్ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ద్వారక, ఇండ్ల నరసింహారావు, సుంకె వెంకటేశ్వర్లు , తాళ్లపల్లి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పీసీపల్లి : క్రిస్మస్ వేడుకలు పీసీ పల్లి మండలంలో ఘనంగా జరిగాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని పాస్టర్లు వినిపించారు. ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని పేర్కొన్నారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా అలంకరించారు. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. ఈ వేడుకలు శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏసుక్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చిల ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సమీప గ్రామాలు, పట్టణాల నుంచి కూడా క్రైస్తవులు భారీగా చర్చిలకు తరలివచ్చారు.

నిబంధనలకు విరుద్ధంగా బార్ అండ్ రెస్టారెంట్

- నిద్రావస్థలో ఎక్సైజ్ శాఖ అధికారులు
- కనిగిరిలో తెల్లవారకముందే తెరుచుకుంటున్న బార్లు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలో మెడికల్ షాపులు, టి షాపులు ఉదయం 7. 30 గంటలకు తెరుస్తారోలేదో కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కనిగిరిలో బార్ అండ్ రెస్టారెంట్లు 8గంటల లోపు కచ్చితంగా తెరుచుకుంటాయి. నిబంధనలకు విరుద్ధంగా బార్ అండ్ రెస్టారెంట్ తెరుస్తున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. దీనిపై విశాలాంధ్ర విలేకరి నిఘా ఏర్పాటు చేయగా ఈనెల 13వ తేదీ ఒక బార్‌షాపు 8.42 గంటలకు తెరవగా ఐదు రోజుల తర్వాత పరిశీలిస్తే 7.13 నిమిషాలకు ఓపెన్ చేసి ఉన్నది. మళ్లీ మరుసటి రోజు వెళ్లి చూడగా 7.42 నిమిషాలకు ఓపెన్ అయి ఉన్నది. ప్రభుత్వ నిబంధన మేరకు బార్ అండ్ రెస్టారెంట్లు 10 గంటలకు తెరవవలసి ఉన్నప్పటికీ ఉదయమే తీశారంటే నియంత్రణ ఉందో లేదో తెలియాల్సి ఉంది. దీనిపై అప్పటికే మందు తాగేందుకు వచ్చిన వారిని ప్రశ్నించగా అన్నా... మాకు ఉదయమే మందు తీసుకునే అలవాటు ఉందని, 20రూపాయలు అదనంగా ఇచ్చి తీసుకుంటున్నామని తెలిపారు. మీరు ఈ విషయ పేపరులో ప్రచురిస్తే వారు 10 గంటలకు తీస్తారు అప్పుడు మా నాలుకలు ఎండిపోతాయి అంటూ సమాధానమిచ్చారు. ఈ విషయమై వివరణ కొరకు ఎస్సైని సంప్రదించగా సిఐతో మాట్లాడవలసిందిగా తెలిపారు. సిఐ క్యాంపులో ఉండడంతో చరవాణిలో అందుబాటులోకి రాలేదు.

అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు
- మనుస్మృతి ప్రతులు దహనం

విశాలాంధ్ర -ఒంగోలు : దళిత నేత నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో 98 వ మనుస్మృతి దహన దినోత్సవాన్ని గురువారం ఒంగోలులో నిర్వహించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం వద్ద మనుస్మృతి దహన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని దళితులు విస్మరించిన రోజు మనుస్మృతికి మళ్ళీ ప్రాణం వస్తుందన్నారు. 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహాద్‌లో దళితులు అంటరానితనం, కుల వివక్ష, స్త్రీల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మనుస్మృతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహిరంగంగా దహనం చేసిన చారిత్రక సంఘటన జరిగిందన్నారు. ఇది కుల వ్యవస్థను, దానిలోని అణచివేత సిద్ధాంతాలను తిరస్కరించడానికి, సమాజంలో సమానత్వం, గౌరవం కోసం జరిగిన ఒక శక్తివంతమైన నిరసన అన్నారు. ఈ స్ఫూర్తి కొనసాగింపులో భాగంగానే మనుస్మృతిని ఈ రోజుకీ దహనం చేస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా మను స్మృతిని దళిత, బహుజనులు తగలబెడుతూనే ఉన్నా, మనుస్మృతిని బతికించాలని మనువాద, అగ్రకుల శక్తులు ప్రయత్నిస్తూనే ఉన్నాయన్నారు. గత 90 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా మనువాద ప్రభుత్వాలు నేడు మనుస్మృతి ప్రతుల దహనాన్ని కూడా అడ్డుకున్నాయన్నారు. మను స్మృతిని అంబేద్కర్ తగలబెట్టిన రోజునున్న పరిస్థితులే ఈరోజుకీ ఉన్నాయన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటు విలువను దళిత బహుజనుల కంటే, ఈ దేశంలోని అగ్ర కులాలే ఎక్కువగా గుర్తించి, లబ్ది పొందుతున్నాయన్నారు. మను వాదులు దళిత, బహుజనుల్ని మతం మత్తులో ముంచి ఓట్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు ఏమరుపాటుగా ఉన్నా, అనైక్యతతో ఉన్నా మను స్మృతి మళ్ళీ వస్తుందన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, కేవీపీఎస్ కార్యదర్శి రఘురాం, నీలం పాలెం అంబేద్కర్ సొసైటీ అధ్యక్షులు వేలూరి శ్రీనివాసరావు, అంక ప్రసాదు, దేవరపల్లి రమణయ్య, మోరపాకుల వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కరణం రమణమ్మకు నివాళులర్పించిన మన్నం

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : గుంటూరు లింగన్నపాలెం కరణం వరమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం ఆమె దశ దినకర్మ జరిగింది. పామూరు మండల మాజీ తెలుగు రైతు అధ్యక్షులు మన్నెం రమణయ్య పాల్గొని నివాళులర్పించారు. కరణం వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు గోళ్ళ భాస్కరరావు, మాజీ సర్పంచ్ గోళ్ళ కేశవరావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గద్దె గంగయ్య, ఏలూరి మహేశ్వరరావు, పొన్నగంటి చిన్న రోశయ్య, బెంగళూరు కేశవరావు తదితరులు నివాళులు అర్పించారు.

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు మరాఠి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - హనుమంతులపాడు : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని పామూరు పట్టణ ఆరె మరాఠా కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఉగ్ర నరసింహారెడ్డికి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జగదాభి మాల్యాద్రి, సుబ్బారావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన గుజ్జుల

విశాలాంధ్ర - పొదిలి : క్రైస్తవ సోదర, సోదరీమణులు అందరికీ పొదిలి మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, దయ, శాంత గుణాలకు ఏసుక్రీస్తు మార్గదర్శకులు అన్నారు. క్రిస్మస్ పండుగ కరుణ, త్యాగానికి ప్రతీక అని తెలిపారు. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో సంతోషం నింపాలని, ఆనందపు కాంతులు వెదజల్లాలని ఆకాంక్షించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : పామూరు మండలం తూర్పు కట్టి కింద పల్లి గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుకట్టు వేణుగోపాల్ , తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు యగటీల మోహన్ రావు, నాగిశెట్టి రత్తయ్య, కంచర్ల నరసయ్య, యర్రంశెట్టి రవిబాబు, ఆకుల నరసింహులు, చాట్ల జక్రయ్య, చాట్ల మార్టిన్ లూథర్,శాంసన్,ఏసురత్నం, యేబు కేశనపల్లి సతీష్ , ఆలేష్, మెడబలిమి రాంబాబు,సంకె కిష్టయ్య పాస్టర్. యేసు తదితరులు పాల్గొన్నారు.

హబీబుల్లాను సత్కరించిన డీఎం శంకర్

విశాలాంధ్ర - పొదిలి : హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్ ఫౌండేషన్ స్థాపించి ఏడు సంవత్సరాలైన సందర్భంగా హబీబుల్లా ను ఏపీఎస్ ఆర్టీసీ పొదిలి డిపో మేనేజర్ శంకర్ రావు, ఆర్టీసీ సిబ్బంది ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదిలి, దర్శి ఆర్టీసీ బస్టాండ్‌లలో ఉచితంగా ప్రయాణికులకు 24 గంటలు మినరల్ వాటర్ ను త్రాగునీటిని రెండు సంవత్సరాలుగా హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ సరఫరా చేస్తున్నారని, ఎంతో మందికి దాహార్తిని తీరుస్తున్నారని అన్నారు.

రోడ్ సేఫ్టీ వారియర్స్‌తో వాహనదారులతో ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-కనిగిరి : ప్రకాశం జిల్లా ఎస్పీ, కనిగిరి డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశాల మేరకు కనిగిరి సీఐ యు. శ్రీనివాసులు ,కనిగిరి ఎస్సై టి. శ్రీరాం కనిగిరి పోలీస్ సిబ్బందితో కలిసి జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ వారియర్స్ తో కలిసి కనిగిరి - పామూరు హైవేలో కొత్తూరు ఆంజనేయస్వామి గుడి వద్ద ద్విచక్ర వాహనదారులకి అవగాహన కల్పించారు. అనంతరం వారితో ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, హెల్మెట్ ధరించిన వాహనదారులను ఆపి వారిని అభినందించి, ఇకపై ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఎటువంటి రోడ్డు ప్రమాదాలకు గురికా వద్దని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కనిగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది సామాజిక సేవ చేసే వివిధ ఫౌండేషన్ల సభ్యులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి ఘన నివాళులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మంగమూరు గ్రామంలో గురువారం గ్రామ వైసీపీ అధ్యక్షులు పాలపర్తి వెంకటరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచి రెడ్డి, జడ్పిటిసి జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా ఎలమందరెడ్డి విచ్చేసి సుబ్బారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీవాకా అరుణ కోటిరెడ్డి నియోజకవర్గ వైసిపి రైతు విభాగం అధ్యక్షులు అబ్బూరి శంకర్రావు , నియోజవర్గ వైసిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు దమ్మాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అట్లూరి ప్రసాద్, వైసిపి నాయకులు అబ్బూరి రామయ్య, కంకణాల సురేష్, తెళ్ళ యోహాన్, షేక్ మస్తాన్ వలి, కుంచాల నాగాంజనేయులు, పాలడుగు రాజీవ్, ఎం.దేవకుమార్, పి. వెంకట్రావు శ్రీనివాసరావు. పాలపర్తి స్వామి రెడ్డి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

హాజీపురంలో పోలీసుల పల్లెనిద్ర

విశాలాంధ్ర - హనుమంతునిపాడు: మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఎస్సై కె. మాధవరావు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలు, శక్తి యాప్, మహిళలపై నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆస్తి నేరాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం అనంతరం గ్రామ శివారులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి తెలియజేయాలని కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన టిప్పర్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా పామూరు మండలం మాల కొండాపురం గ్రామ సమీపంలో బుధవారం తెల్లవారుజామున రహదారిపై వెళ్తున్న టిప్పర్ ఇంజిన్ బాక్స్ వద్ద మంటలు వ్యాపించాయి. గమనించిన డ్రైవర్ 112కు సమాచారం అందించడంతో, పోలీస్, ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే టిప్పర్ పూర్తిగా అగ్నికి ఆహుతైంది.

భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రార్థన మందిరాలలో భక్తిశ్రద్ధ లతో క్రిస్మస్ పర్వదిన వేడుకలు జరుపుకున్నారు. స్థానిక్రిస్టియన్ పాలెంలోని సిలోయం చర్చిలో పాస్టర్ నిక్సన్ సందేశమిస్తూ దేవుడు లోకానికి వెలుగై వచ్చారని ప్రత్యేక ప్రార్థన చేశారు. ఎన్ ఎస్ పి కాలనీ లో గల మిస్పా ప్రార్థనా మందిరం పాస్టర్ తెళ్ళ విల్సన్ చర్చిలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. కిక్కిరిసిన భక్తులతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మెయిన్ రోడ్డు వద్ద గల బ్లెస్సింగ్ ఏజి చర్చిలో పాస్టర్ రోజ్ మేరీ క్రిస్మస్ పండుగను ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. అంబేద్కర్ నగర్ 4 వ లైన్ లో గల ఆది అపొస్తుల చర్చిలో పాస్టర్ జాషువ ఆధ్వర్యంలో పండుగను పురస్కరించుకుని బంధుమిత్రులకు క్రైస్తవులు పిండివంటలు మిఠాయిలు పంచిపెట్టారు. చిన్నారులకు బహుమతులు అందజేసి పెద్దలు ఆశీర్వదించారు. ఎటుచూసినా పండుగ వాతావరణం కనిపించింది. క్రైస్తవులకు కులమతాలకు అతీతంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

క్రీస్తు పుట్టుక లోకానికే శుభదినం

విశాలాంధ్ర-అర్ధవీడు : ఏసుక్రీస్తు పుట్టుక లోకమంతటికి శుభదినం అని ఆర్‌సిఎం చర్చి ఫాదర్ జాన్ అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలోని ఆర్ సి ఎం చర్చిలో బుధవారం అర్ధరాత్రి ఫాదర్ జాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సందేశం ఇస్తూ ఒక దేవదూత మరియమ్మకు కలలో కనిపించి నీవు దేవుని మహిమను పొందావని దేవుని పవిత్ర ఆత్మ నీపై వేంచేసి తద్వారా నువ్వు గర్భం దాల్చి ఒక శిశువుకు జన్మనిస్తావని ఆ శిశువుకు ఏసు అని పేరు పెట్టమని చెప్పి అదృశ్యమైందని అన్నారు. ఆ దేవదూత చెప్పిన మాట ప్రకారమే జరిగిందని అన్నారు. మానవులంతా ప్రభువు నేర్పిన శాంతి, క్షమ, దయ, ప్రేమ నిరాడంబరత కలిగి జీవించాలన్నారు. అనంతరం క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను ప్రజలందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు సిస్టర్స్ అఖిల, పీటర్ ఫెలో, మేరి జెని , నాగిరెడ్డిపల్లి, పెదనాగులవరం, సీతా నాగలవరం, బొడిచర్ల, గానుగపెంట గ్రామాల నుండి పెద్ద ఎత్తున కతోలిక క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

మీనాంబి కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం శాఖ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం మార్కాపురం మండలంలోని మన్నెంవారిపల్లి గ్రామంలో మీనాంబి కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఆమె కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందిపడుతున్న విషయాన్ని కమిటీ సహాయ కార్యదర్శి అనుముల ఆంజనేయులు కమిటీ వారికి తెలియజేయగా కమిటీ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు మన్నెంవారిపల్లి గ్రామం వెళ్లి వారి స్థితిగతులు తెలుసుకొని వారికి ఒక నెలకు సరిపోయే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం తహసీల్దార్ కె. చిరంజీవి, డివిజన్ పరిపాలన అధికారి రవీంద్ర రెడ్డి, యర్రగొండపాలెం తహసీల్దార్ మంజునాథ రెడ్డి, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్ లోని తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో గురువారం క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన పాస్టర్ షాలెం రాజ్ వాక్య పరిచర్య చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమానవాళి పాపాల నిమిత్తం ప్రభువైన ఏసుక్రీస్తు జన్మించారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల ప్రేమ కలిగి సమాధానంగా జీవించాలని ఆయన అన్నారు. చర్చి కోయర్ ప్రత్యేక పాటలు ఆలపించారు. ఈ క్రిస్మస్ ఆరాధనలో చర్చి అధ్యక్షులు దేవరకొండ శామ్యూల్, ఉపాధ్యక్షులు గుర్రం ఆర్థర్, కార్యదర్శి పులుకూరి జయరావు, చర్చి పాస్టర్ పులుకూరి అమృత్‌తేజ్, సంఘ కార్యవర్గ సభ్యులు ఎలకపాటి పోలయ్య, దారివేముల బాబీ, భూదాల సతీష్, ప్రదీప్, విజయ్ కుమారి, వినుకొండ సుజాత, పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు .క్రిస్మస్ పురస్కరించుకొని ఆ గ్రామాల్లోని చర్చిలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి స్టార్లు ఏర్పాటు చేశారు. మండలంలోని ఎదురాళ్లపాడు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కిషోర్ కుమార్ ,కొనకనమిట్ల షారోన్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రవికుమార్, గొట్లగట్టు చర్చిలో కాశిరెడ్డి ,సిద్ధవరం చర్చిలో రాజారావు, పెదారికట్ల ఆర్సిఎం చర్చిలు ఫాదర్ నాగరాజుగుంట బాప్టిస్ట్ చర్చి వద్దిమడుగు తువ్వపాడు గ్రామాల్లోనీ చర్చిలలో పాస్టర్లు క్రీస్తు జననం, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పాటలు పాడి ప్రార్థన నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేకులు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బంధుమిత్రుల రాకతో గ్రామాల్లో సందడి నెలకొంది.

క్రీస్తు జననం ప్రపంచానికే ఆదర్శం

దైవ సందేశకులు తాతపూడి తెల్లయ్య

విశాలాంధ్ర-ముండ్లమూరు : క్రీస్తు జననం ప్రపంచానికే ఆదర్శమని, కరుణామయుడైన ఏసుక్రీస్తు సర్వ మానవాళికి బోధించిన శాంతి సందేశం అనుసరణీయమని దైవ సందేశకులు పాస్టర్ తాతపూడి తెల్లయ్య (ఇమ్మానియేల్) క్రిస్మస్ సందేశాన్ని ప్రార్థన మందిరాల్లో క్రైస్తవ సోదరులకు సూచించారు. గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలో అన్ని గ్రామాలలో గల ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తిశ్రద్ధలతో మందిరాల్లో క్రీస్తును స్తుతిస్తూ భక్తులు ప్రార్థనలు చేశారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని కవనెంట్ చర్చిలో తెల్లవారుజామున కొవ్వొత్తులతో బయలుదేరి పురవీధుల్లో క్రీస్తు గీతాలను ఆలపించారు. ప్రదర్శన నిర్వహించారు. హ్యాపీ క్రిస్మస్ అంటూ యువత సందడి చేశారు. అనంతరం మందిరాల్లో ప్రార్థనలు చేశారు. కేకును కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దుస్తులు ధరించి యువత ప్రార్థనలో పాల్గొన్నారు. విద్యార్థులకు 2026వ సంవత్సరంలో శుభాలు కలిగి ఏసుక్రీస్తు ఆశీస్సులు పొందాలని పాస్టర్ తాతపూడి తెల్లయ్య పేర్కొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పోతుల చెంచయ్య 29వ వర్ధంతి సందర్భంగా పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు గురువారం నిత్యవసర వస్తువులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వారిలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తదితరులు ఉన్నారు.

పోతవరంలో పొంగళ్ళు

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలం పోతవరం గ్రామంలో గురువారం పోలేరమ్మ బంగారమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉగ్రకు పోతవరం గ్రామస్తులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురుగమ్మి ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్ పోతవరం టిడిపి నాయకులు రావి రాజా గోనుగుంట్ల చెన్నయ్య గోనుగుంట కేశవులు వేముల సింగయ్య చల్లా రవి వేముల చినమాల కొండయ్య వడ్డంపూడి బ్రహ్మయ్య రావి సింగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభల విజయానికి ప్రచార జాతాలు

విశాలాంధ్ర -ఒంగోలు : సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లావ్యాప్తంగా డిసెంబరు 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు విస్తృత ప్రచార జాతా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ తెలిపారు. గురువారం ఒంగోలులో మీడియాతో మాట్లాడిన వారు, జిల్లాలోని అన్ని వర్గాల కార్మికులు, ఉద్యోగులు ఈ జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాతా కనిగిరి, మార్కాపురం, ఒంగోలు రెవెన్యూ డివిజన్ల పరిధిలో సాగుతుందని పేర్కొన్నారు. కార్మిక ఉద్యమాలకు దిశానిర్దేశం ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయడమే ఈ ప్రచార జాతాల ప్రధాన లక్ష్యమని సిఐటియు నాయకులు స్పష్టం చేశారు. కేంద్రం తీసుకొస్తున్న నూతన కార్మిక చట్టాలను తిప్పికొట్టేందుకు, ఆంధ్రుల హక్కుగా సంక్రమించిన విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించుకునేందుకు ఈ మహాసభలు వేదిక కావాలని పేర్కొన్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి వేలాదిగా కార్మికులు, ఉద్యోగులు విశాఖ మహాసభలకు తరలివచ్చి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.

టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా చెన్నమ్మ

విశాలాంధ్ర-సిఎస్ పురం : ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శిగా మండల టిడిపి సీనియర్ నాయకులు వి బైలు గ్రామ మాజీ సర్పంచ్ నాగిశెట్టి చినమాల కొండయ్య సతీమణి చెన్నమ్మ ను పార్టీ ప్రకటించింది తనపై నమ్మకంతో జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మరియు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెన్నమ్మ మాలకొండయ్య తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తమ శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు అలాగే నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం: ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : ఏసుక్రీస్తు సర్వ మానవాళికి మార్గదర్శకమని, బోధనలు ఆచరణియమని కనిగిరి ఎమ్మెల్యే, టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. మండలంలోని కంబాలదిన్నే చర్చిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ సమాజ శాంతి, సామరస్యం కోసం భక్తి శ్రద్ధలతో ప్రభువు ను ప్రార్ధించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నం రమణయ్య గ్రామ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాధవరావు, గోళ్ళ భాస్కరరావు, గద్దె గంగయ్య గోళ్ళ వీరాంజనేయులు, ఏలూరి మహేశ్వరరావు, నల్లబోతుల శీను, ఏలూరి నరసింహారావు, ఒంగోలు ప్రతాప్, పురుషోత్తం, రాజారావు బెజవాడ రఘుబాబు, అరుణ, గోళ్ల కేశవరావు, వీరబాబు, ఏలూరు కృష్ణ ప్రసాద్, సనమూరి వెంకటేశ్వర్లు, గోళ్ళ మాచర్ల తదితరులు పాల్గొన్నారు.

భైరవకోన సందర్శించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనను జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్ అయేషా బేగం కుటుంబ సమేతంగా గురువారం భైరవకోన సందర్శించారు ముందుగా భైరవకోనని జలపాతాన్ని సందర్శించిన అనంతరం భైరవకోనలోని త్రిముఖ దుర్గా అమ్మవారిని కాలభైరవ స్వామిని శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భైరవ కోన చైర్మన్ ముప్పాల శ్యాంసుందర్ రాజు ఆల ఈవో డి వంశీ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు దేవస్థానం అర్చకులు వారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థానం శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు ముద్దులూరి వెంకటరాజు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పథకానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-పామూరు : ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద ఎంపీ ల్యాండ్స్ 10 లక్షల రూపాయలు మంజూరు చేయించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కి ఇనిమెర్ల సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీ నారాయణ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మంచినీటి పథకం పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో స్వచ్ఛమైన నీటిని ప్రజలందరూ సేవించే విధంగా శాసనసభ్యులు ముక్కుఉగ్ర నరసింహారెడ్డి కృషితో ఇనిమెర్ల గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎంపీ ల్యాండ్స్ నిధులను మంజూరు చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ శివ శంకర్ రెడ్డి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు నందా, ఆర్డబ్ల్యూఎస్ జె ఈ రమేష్, ఎద్దుల రామకృష్ణ, ఎద్దుల మామయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలి

విశాలాంధ్ర-అర్ధవీడు : త్వరలో ప్రకటించనున్న మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కూడా కలపాలన్న అభ్యర్ధనలు ఒక్క మార్కాపురం సబ్ కలెక్టర్కి సుమారు వెయ్యికి పైగా అభ్యర్ధనలు వెళ్ళాయని, ఈ అభ్యర్ధనలకు కేవలం ఈ నెల 28వతేదీ వరకే గడువు కలదని, ఈ సదవకాశాన్ని మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ప్రాంతాలవారే కాకుండా, దర్శినియోజకవర్గ ప్రజలు కూడా జిల్లా కలెక్టర్కు నాట్సాఫ్ నెం. 8886616001కు "దర్శినియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని మా అభ్యర్ధన"అంటూ పంపేవారు వారిపేరునమోదు చేసి పంపాలని పశ్చిమప్రకాశం విద్యావంతుల మరియు మేధావంతుల వేదిక నాయకులు ఓరుగంటి మల్లిక్, డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, ఈ.చెన్నయ్యలు ఒక ప్రకటనలో కోరారు. మార్కాపురం సబ్ కలెక్టర్కు ఆర్డీవో మార్కాపురం జి, మెయిల్ డాట్కు మెయిల్ కు కూడా పంపవచ్చని వారు కోరారు. వ్యక్తిగతంగా సబ్కలెక్టర్కు వినతులు ఇచ్చేందుకు ఆసక్తిగలవారు 9966250595కు సెల్ చేసేవారు వినతిపత్రాల కోసం మమ్మల్ని సంప్రదించవచ్చని వారు తెలిపారు.

మాజీ మంత్రికి సురేష్కు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల ప్రజలకు, వైస్సార్సీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వివిధ హోదాలో ఉన్న నాయకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర వైస్సార్సీపీ పార్టీ మాజీ మంత్రి వర్యులు, పిఏసి సభ్యులు, కొండేపి నియోజకవర్గం ఇంచార్జి వర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ కు తన నివాసంలో క్రిష్టమస్ పండగ సందర్భంగా సింగరాయకొండ మండల పార్టీ అధ్యక్షులు మసనం వెంకట్రావు వారి సతీమణి మసనం వెంకట్రత్నం గౌరవ పూరకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -కంభం : క్రిస్మస్ అంటే ప్రభువు పుట్టినరోజు తో పాటు ఆయన మార్గం అనుసరించవలసిన ఆవశ్యకత తెలిపే రోజు విశ్వ వ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, శాంతి, కరుణ కూడిన విశ్వాసపూరితమైన, ఏసుక్రీస్తు చూపిన మార్గం మనందరికీ ఆచరణీయం అని రోమన్ క్యాథలిక్ మిషన్ ఫాస్టర్ పిడతల జోషఫ్ అన్నారు. క్రైస్తవ సోదర,సోదరీమణులు సమాజ శాంతి, సామరస్యం కోసం ఏసు ప్రభువును భక్తిశ్రద్ధలతో ప్రార్ధించాలని కోరారు. రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు, క్రిస్మస్ పండగ సందర్భంగా సంతోషంగాఉండాలని ప్రార్ధన చేసారు.క్రైస్తవ సోదరులకు తన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేస్తునట్లు తెలిపారు.పండగ సందర్భంగా పట్టణం లోని ఫిలిదేల్ఫియా ప్రార్ధన మందిరంలో ఎల్డర్ లాజర్స్ ,ఆర్ సి ఎం చర్చి, ఆసన్న ప్రేయర్ హాల్, ఏబీఎస్ చర్చిలలో ప్రార్ధనలు చేసారు. అనంతరం పలు ఆటల పోటీలు నిర్వహించారు.

కురిచేడులో....

విశాలాంధ్ర-కురిచేడు : క్రీస్తు మన హృదయంలో జన్మించుటయే నిజమైన క్రిస్మస్ అని కురిచేడు మండల పాస్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పొట్లపాడు సియోనూ ప్రార్ధన మందిరం సంఘకాపరి రెవరెండ్ షేక్ ఖాశీం గురువారం తెలిపారు. క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ సందేశం అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రపంచ మానవాళిని పాపం నుంచి విడుదల కలిగించడానికి కన్యక గర్భమున జన్మించి ప్రేమా కరుణా శాంతిని బోదించి మానవాళిని సన్మార్గంలో నడిపించాడని తెలిపారు. మండలంలోని క్రైస్తవ సోదరులు తమ చర్చీలను ప్రత్యేకంగా అలంకరించి బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గురువారం వైసీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ముక్తిపూడి స్టాలిన్ పాల్ పడమర కాశీపురంలో క్రిస్మస్ సందేశం అందించగా మండలంలోని తెలుగు బాప్టిస్ట్, లూథరన్, రోమన్ కాథలిక్, మరియు వివిధసంఘాలలో ఉదయం నుంచి చర్చిలలో క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వ హించారు. నవంబర్ 25 నుంచి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి క్రిస్మస్ సందర్భంగా గురువారం చిన్నారులతో ప్రత్యేకంగా క్రిస్మస్ నాటికలు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులు విరివిగా పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో...

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండలం కనుమళ్ళ గ్రామ పరిధిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలను గురువారం పాఠశాల అసోసియేట్ డైరెక్టర్ బసివి రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు యేసు క్రీస్తు జన్మ కథను వివరిస్తూ ఒక అద్భుతమైన నాటికను ప్రదర్శించి అందరి మనసులను ఆకట్టుకున్నారు. నాటిక ద్వారా యేసు సందేశం, ప్రేమ, శాంతి, క్షమ, మానవత్వ విలువలతో పాటు అన్ని మతాల ఐక్యతను చక్కగా ప్రతిబింబించారు.ఇందులో భాగంగా అదనంగా సంగీత ప్రదర్శనతో పాటు మూడు నృత్యాలు నిర్వహించగా, అవి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమాన్యం తరపున విద్యార్థులందరికీ ప్లమ్ కేక్ను పంపిణీ చేయడం జరిగింది.ఈ క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, మానవతా భావాలు పెంపొందించేలా ఎంతో హృద్యంగా, క్రిస్మస్ వేడుకలు అందరి సహకారంతో ఎంతో ఘనంగా, స్మరణీయంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ రాంబాబు, అకాడమిక్ అడ్వైజర్ దివి రావ్, పాఠశాల ప్రిన్సిపల్ దిల్ నజీర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుల్లలచెరువులో...

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో క్రిస్మస్ పండుగ వేడుకలు మిన్నంటాయి.ఈ సందర్భంగా పుల్లలచెరువు బాప్టిస్ట్ చర్చి సంఘం సభ్యులు గురు వారం తెల్లవారుజామున పట్టణ పురవీధుల్లో ఘనంగా వీధి సువార్త కార్యక్రమాన్ని నిర్వహించారు. యేసుక్రీస్తు జనన సందేశాన్ని, ఆయన చూపిన ప్రేమ మరియు త్యాగ గుణాలను ప్రజలందరికీ తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సందేశ్ స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రీస్తు జన్మవృత్తాంతాన్ని చాటిచెప్పే గీతాలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు దారిపొడవునా ప్రజలను అలరించాయి. చిన్నారి విద్యార్థులు ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ, క్రీస్తు సందేశాన్ని వినూత్న రీతిలో ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సంఘ కాపరి ఆర్ ఆనందరావు మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసుక్రీస్తు ఈ భూమిపైకి శాంతి, సమాధానాన్ని అందించడానికి జన్మించారని అన్నారు. ఆయన చూపిన ప్రేమ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, పాప విముక్తి కోసం ఆయన చేసిన త్యాగం సాటిలేనిదని వివరించారు.ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి పెద్దలు, సంఘ సభ్యులు, మహిళలు, సందేస్ స్కూల్ పిల్లలు మరియు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. వీధుల్లో సాగిన ఈ ర్యాలీతో పుల్లలచెరువు మండల కేంద్రంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

మద్దిపాడు తెలుగు బాప్టిస్ట్ చర్చిలో....

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు తెలుగు బాప్టిస్ట్ లోని విలియం కేరి మెమోరియల్ తెలుగు తెలుగు బాప్టిస్టాప్టిస్ట్ చర్చిలో గురువారం జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నందు జరిగిన ప్రార్థనా వేడుకల్లో మాజీ మంత్రి నాగార్జున పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీ. వాకా అరుణ కోటిరెడ్డి, వైసిపి నాయకులు ఎం.సంజీవరావు, పాలడుగు రాజు, బెజవాడ రాము, పోలి నేని వెంకట్రావు, ఎం. దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు. పెద్దకొత్తపల్లి లో క్రిస్మస్ వేడుకలు పాస్టర్ సుశాంత్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు మద్దిపాడు పాస్టర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు క్రిస్మస్ విశిష్టత తెలియజేశారు పాస్టర్ కాకుమాను రామాంజనేయులు క్రిస్టమస్ విశిష్టతను తెలియజేశారు పాస్టర్ కాకుమాను ఏసుదాసు క్రిస్మస్ సందేశాన్ని విశిష్టతను భక్తులకు తెలియజేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ రెబ్బవరపు రాఘవరావు క్రిస్మస్ సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు పేదలకు ఫలహారాలు పంచిపెట్టారు.

శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర- వెలిగండ్ల: ఏసుప్రభు దీవెనలు ప్రజలందరి మీద ఉండాలని మానసిక వికలాంగుల అయినప్పటికీ ప్రభువు ఆశీస్సులతో చక్కని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్ ఆకాంక్షించారు. గురువారం కనిగిరిలోని కొత్తూరు నందుగల మానసిక బదిరిల పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు దేవుడు లాంటి వారిని వారి యొక్క ఆయురారోగ్యాలు ప్రభువైన యేసు ప్రభువు చూస్తారని ఎల్లప్పుడూ పిల్లలు ఆరోగ్యంగా ఉంటూ చదువుల్లో ముందుండాలని అన్నారు. ఈ క్రమంలో దైవ సువార్తకులు తగరం రూబేన్ సువార్తను అందించారు. అనంతరం క్రిస్మస్ వేడుకల కేకును కట్ చేసి, విద్యార్థులకు భోజనం అందించారు, పాఠశాల ప్రిన్సిపల్ మదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాస్టర్ రూబేన్, కొటికల బాలబాదుర్ల, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో....

విశాలాంధ్ర-మార్కాపురం : క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. పండుగ సందర్భంగా పట్టణంలోని ఉపీఎం చర్చి, ఎస్వీకేపీ కాలేజీ రోడ్డులోని చర్చిలు, రైల్వేస్టేషన్ రోడ్డులో గల ఆర్సిఎం చర్చిలను దీపాలతో సుందరంగా అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే వివిధ చర్చిల్లో యేసుక్రీస్తు కీర్తనలను బోధిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఎక్కడ చూసినా చర్చిల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ జీసెస్ బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని, అనుసరణీయమని అన్నారు. శాంతి, సహనం, మానవతావాదం, ఇతరులకు సహాయ సహకారాలు అందించడం, ఎదుటి వ్యక్తిని ఇష్టంగా ప్రేమించడం యేసు క్రీస్తు బోధనలలోని ముఖ్యాంశాలని అన్నారు. జీసెస్ అంటే ఒక కులానికి మతానికి ప్రాంతానికి సంబంధించినది కాదని విశ్వమానవాళి జీవన విధానానికి దర్పణం పడుతుందని అన్నారు. అందువల్లనే విశ్వవ్యాపితంగా కోట్లాది మంది ప్రజలు జీసెస్ను ప్రేమిస్తూ ఆరాధిస్తున్నారని అన్నారు. జీసెస్ బోధించిన బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని పాస్టర్లు కోరారు. ఈ సందర్భంగా చర్చిల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఏబీఎం కాంపౌండ్ చర్చిలో జరిగిన ప్రార్థన కార్యక్రమంలో 16వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్ దారివేముల హర్షితబాబి దంపతులు పాల్గొన్నారు.

అధికారం శాశ్వతం కాదు: బ్రహ్మానందరెడ్డి

విశాలాంధ్ర-కంభం : చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు,కార్యకర్తల పై అన్యాయంగా కేసులుపెట్టి కక్ష సాధింపుచర్యలకు దిగుతుందని అధికారం శాశ్వతం కాదని రాష్ట్ర వైసీపీ నాయకులు, ప్రకాశం జిల్లా వైసీపీ పరిశీలకులు జక్కల బ్రహ్మానంద రెడ్డి అన్నారు. టిడిపి నాయకులూ పెట్టిన కేసులో 14రోజులు రిమాండ్లోఉండి బెయిల్ పై బుధవారం విడుదలై నేపథ్యంలో గురువారం చెన్నారెడ్డి స్వగ్రామమైన జంగంగుంట్లకు వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కక్ష సాధింపుచర్యలకు దిగుతుందని నియోజకవర్గ నాయకుడు దొడ్డంపల్లి కృష్ణ రెడ్డి ని సుమారు 60 రోజులకు పైగా ,చెన్నారెడ్డిని 14 రోజులు రిమాండ్ లో ఉంచడమే అందుకు నిదర్శనం అన్నారు.ఇలాంటి సంస్కృతీ ఎన్నడూ లేవని కూటమి ప్రభుత్వం లో అరాచకం జరుగుతున్నదని ఆరోపించారు

.కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణ రెడ్డి ,ఏలం వెంకటేశ్వర్లు ,స్టేట్ మైనారిటీ సెల్ సెక్రెటరీ గఫ్ఫార్ అలీ ఖాన్ ,మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గృహాల్లో చోరీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలలోని సాయిబాబా గుడి ఎదురు గొందులో ఉన్న నాలుగు గృహాలలో బుధవారం రాత్రి చోరికి గురైనట్టు యజమానులు తెలియజేశారు. దోర్నాల గ్రామానికి చెందిన పల్లా శివ, యు బాలకృష్ణ, రమేష్, ఎస్ సుబ్బయ్య వారికి చెందిన గృహాలలో బుధవారం రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో తాళాలు పగల గొట్టి బీరువాలో ఉన్న బంగారాన్ని దొంగలు దొంగిలించినట్టు ఇంటి యజమానులు తెలిపారు. పూర్తి విషయం సమాచారం ఇవ్వలేదు ఇంకా, సమాచారం అందిన వెంటనే, ఎర్రగొండపాలెం సిఐ కె అజయ్కుమార్, దోర్నాల ఎస్ఐ వెంకటరమణ. తన సిబ్బందితో మరియు క్లూస్ టీమ్ తో, సంఘటన స్థలానికి చేరుకొని, పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చర్చిలకు స్వీట్స్ బాక్సులు పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఉన్న 14 చర్చిలకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వీట్స్ బాక్సులను పంపిణీ చేశారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య సహకారంతో మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పందరబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు మరక నాగరాజు, సర్పంచ్ నర్రా కృష్ణ, గ్రామ పెద్దలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - భట్టిప్రోలు : భట్టిప్రోలులో నూతన ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శంకుస్థాపన చేశారు.నికూటమి నాయకులు హాజరుకావాలని కోరారు.రూ.35 లక్షలు నిధులు మంజూరయ్యాయని తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయినిబాబా తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చర్చిలకు ఫలహారం పంపిణీ

విశాలాంధ్ర - నగరం : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండలంలోని ప్రార్థనా మందిరాలకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో ఫలహారం పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కోసం అభ్యున్నతి కోసం ప్రార్థించాలని కోరారు.

తాగునీటి పథకం పు:నరుద్ధరించండి

విశాలాంధ్ర - నగరం : గ్రామీణ ప్రజలకు రక్షిత తాగునీరు అందించేనిలక్ష్యంతో ధూళిపూడిలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామం మధ్యలో రూ. లక్షల ఖర్చుతో నిర్మించిన పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పేదలకు మంచినీరు భారమైందన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-మద్దిపాడు : మోటార్ సైకిల్ అదుపుతప్పి ఇద్దరు గాయాలయ్యాయి ఈ సంఘటన గురువారం గుండ్లపల్లి పరిశ్రమల కేంద్రం వద్ద జరిగింది స్థానికులు సమాచారం మేరకు వివరాల్లోకి వెళ్తే ఒంగోలు నుండి ముండ్లమూరు వెళ్లేందుకు తన ద్విచక్ర వాహనంపై ముగ్గురు బయలుదేరారు గుండ్లపల్లి పరిశ్రమల వాడ వద్దకు రాగానే కారు వేగంగా వెళ్తూ మోటార్ సైకిల్ హ్యాండిల్ తగిలింది. దీంతో మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టింది ఈ సంఘటనలో ఒంగోలుకు చెందిన పాస్టర్ సీమోను పాస్టర్ డానియల్ కు స్వల్ప గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించారు.

స్ఫూర్తి ప్రదాత అటల్ బిహారీ వాజ్‌పేయి

విశాలాంధ్ర - పొదిలి : భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి మండల బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి దేశ అభివృద్ధికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, జిల్లా బీజేపీ నాయకులు కల్లం సుబ్బారెడ్డి, నూతక్కి నాగేశ్వరరావు, ఆకుపాటి లక్ష్మణ్, భాష, రఫీ, ఖాదర్ భాష, శ్రీనివాసులు, కొనకనమెట్ల మండల బిజెపి అధ్యక్షులు సురేష్ బాబు, మాజీ మండల బీజేపీ అధ్యక్షుడు కిలారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాంభూపాల్ రెడ్డి దశ దిన కర్మలో కదిరి పార్థసారథి

విశాలాంధ్ర-సిఎస్ పురం : గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని రాంభూపాల్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పంచాయతీ అధికారులపై గ్రామస్తుల అగ్రహం

విశాలాంధ్ర - కారంచేడు : కారంచేడులోని పాత మాలపల్లెలో డ్రైనేజీ సమస్య నెలకొంది. డ్రైనేజీ కాలువ పూడిక తీయని కారణంగా కాలువలో నీరు పారక దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు తెలిపారు. రాత్రి వేళల్లో దోమలు విపరీతంగా పెరిగాయని వాపోతున్నారు. పంచాయతీ సిబ్బంది పనితీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే పంచాయతీ సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

మందుబాబులకు అడ్డాగా బస్‌షెల్టర్

విశాలాంధ్ర - కారంచేడు : పిడుగురాళ్ల-ఓడరేవు జాతీయ రహదారిపై కారంచేడు పరిధిలో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ మందు బాబులకు అడ్డాగా మారింది. బస్ స్టాండ్‌ను మందుబాబులు అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. మద్యం సీసాలు, సిగిరెట్ వ్యర్థాలు, తదితర సామగ్రి షెల్టర్‌లో దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

చీరాలలో పోలీసు ప్రతిష్టకు మచ్చ

- నడిరోడ్డుపై పోలీసులు వాగ్వాదం
- వీఆర్‌కు ఏఎస్సై రవికుమార్

విశాలాంధ్ర - చీరాల టౌన్ : ఇద్దరు పోలీసులు నడిరోడ్డుపై తీవ్రస్థాయిలో వాగ్వాదంకు దిగటంతో పోలీసు ప్రతిష్టకు మచ్చ ఏర్పడింది. పోలీసు విభాగంలో విధులు నిర్వహిస్తున్న వన్‌టౌన్ సిఐ సుబ్బారావు, ఏఎస్ఐ పిల్లి రవికుమార్ బుధవారం అర్ధరాత్రి చీరాల మసీద్ సెంటర్ నడిరోడ్డుపై వాగ్వివాదాలకు దిగడం, పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని బహిరంగంగా ప్రశ్నార్థకంగా మార్చింది. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే రోడ్డుపై తలపడటం, మద్యం మత్తులో ఉన్న ఏఎస్ఐ సవాళ్లు ప్రతి సవాళ్లతో పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చడం ప్రజలను విస్మయానికి గురిచేసింది. శాంతి భద్రతలు కాపాడాల్సిన ఖాకీ చేతుల్లోనే శాంతి భద్రతలు భగ్నమవడం, ఆ క్షణాల్లో అక్కడ ఏర్పడిన వాతావరణం పోలీస్ విభాగపు క్రమశిక్షణపై తీవ్ర అనుమానాలకు దారితీసింది. ఒక సామాన్యుడు ఇలాంటి ప్రవర్తనకు పాల్పడితే వెంటనే చట్టం పనిచేస్తుంది, మరి ఖాకీకి మాత్రం ఎందుకు మౌనం అనే ప్రశ్న చీరాల ప్రజల మనసుల్లో ప్రతిధ్వనిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత అహంకారాల ఢీ కాదు, పోలీస్ వ్యవస్థలోని బాధ్యతారాహిత్యానికి అద్దం పట్టిన సంఘటనగా ఉందని పలువురు మేధావి వర్గం వ్యాఖ్యనిస్తున్నారు.

విషయం ఎస్పీ ఉమామహేశ్వర్ దృష్టికి చేరటంతో రిపోర్ట్ ఆధారంగా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు ఏఎస్ఐ పిల్లి రవికుమార్‌ని విఆర్ కు పంపించినటు సమాచారం. ఏఎస్ఐ పిల్లి రవికుమార్ వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో పోస్టింగ్‌లో ఉండి చీరాల రూరల్ సీఐ పరిధిలోని రిసార్ట్స్‌ల వద్ద ప్రోటోకాల్ చూస్తూ ఉంటాడు. సంవత్సరం క్రితం రియల్ ఎస్టేట్ గొడవల్లో సైతం తలదుర్చి ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురయ్యారు. ప్రాథమిక సమాచారం అనంతరం సమగ్ర సమాచారంతో కఠిన చర్యలు ఉంటాయని పలువురు పోలీస్ అధికారులు అంటున్నారు.

బాపట్ల పర్యాటకరంగం అభివృద్ధి చర్యలు

- పాండురంగాపురం రహదారికి రూ.15 కోట్ల నిధులు
- సమగ్ర ఆలోచనతో బాపట్ల ప్రగతికి అడుగులు
- ఎమ్మెల్యే వేగేశన ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - బాపట్ల : మాటల్లోస్పష్టత.. చేతల్లో కార్యదక్షత.. చెప్పింది చేయటమే ఆయన ప్రత్యేకత. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి ఒక సమగ్రమైన ఆలోచన విధానంతో, నిరంతరం అదే తపనతో ముందడుగు వేస్తూ అభివృద్ధిలో స్ఫూర్తి ప్రదాతగా నిలిస్తున్నారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు. సమర్థత కలిగిన ప్రణాళికలు అమలు చేయటం ద్వారా నియోజకవర్గ ప్రగతికి పెద్దపీట వేశారు. ప్రగతి దిశగా పనిచేసే నేతకు ప్రజల నీరాజనాలు ఎప్పటికీ ఉంటాయనే అక్షర సత్యాన్ని అక్షరాల రుజువు చేస్తున్నారు ఎమ్మెల్యే వేగేశన సరేంద్ర వర్మ రాజు. అభివృద్ధిలో బాపట్ల నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలన్న ఆయన ఆలోచన విధానం ఒక నిర్మాణాత్మకమైన ప్రగతికి నాంది పలుకుతోంది. సంపూర్ణమైన భవిష్యత్తుకు పునాది వేస్తోంది. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రతిపాదనలు, ప్రణాళికలు, సిద్ధమవుతున్నాయి. తాజాగా 15 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో బాపట్ల నుండి పాండురంగపురం రహదారి ఆవిష్కృతం కాబోతోంది. ఇప్పటికే బాపట్ల పర్యాటక రంగం ప్రగతి దిశగా పరుగులు పెడుతున్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు ఈ రంగంలో అమలు జరగబోతున్నాయి. బాపట్ల జిల్లా కేంద్రం నుండి 8 కిలోమీటర్ల పాండురంగాపురం రహదారి నిర్మాణం కోసం ఎమ్మెల్యే శతవిధాల ప్రయత్నాలు చేసి సఫలీకృతులయ్యారు. దీని అవసరాన్ని, ప్రాధాన్యతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో విశేషంగా కృషి చేశారు.ఈ రహదారిని విస్త రించటంతో పాటు, ఈ ప్రాంతాన్ని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో దీనికోసం పటిష్టమైన ప్రణాళికను అమలు చేయబోతున్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ మీద వంతెన నిర్మాణ పనులు త్వరలోనే రూపుదిద్దుకోబోతున్నాయి. సుమారు రూ.11 కోట్లలు వ్యయంతో ఈ వంతెన ఏర్పాటు కాబోతోంది. ఇప్పటికే సూర్యలంక తీరం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రూ.97 కోట్లలను వెచ్చించడమే కాకుండా, పర్యాటక మణిహారంగా తీర్చిదిద్దే క్రమంలో కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగానే పాండురంగాపురం రహదారికి ఎమ్మెల్యే చేసిన సిఫార్సును ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయటంతో ఈ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవు తుంది. నూతన సంవత్సరం నుండి ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారాలోకేష్, పయ్యావుల కేశవ్, జనా ర్దన్ రెడ్డిలకు ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలాభివృద్ధికి కూటమి ప్రభుత్వ కృషి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ నేత అనగాని శివప్రసాద్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని అముదాలపల్లి పంచాయతీ కొమరవోలు గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలు, జడ్పీ నిధులు రూ.6.5 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, సర్పంచ్ నర్రా కృష్ణ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మరక నాగరాజు, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీనివాసవరప్రసాద్ మృతి బాధాకరం: తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుడు లుక్క శ్రీనివాసవర ప్రసాద్ మృతి బాధాకరం మని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.ఇటీవల బాపట్ల మండలం చింతావారిపాలెం గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం వలన దుర్మరణం చెందిన ముత్తాయపాలెం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు లుక్క శ్రీనివాసవర ప్రసాద్ పార్థీవ దేహం పై అసోసియేషన్ సభ్యులు తో కలసి మువ్వన్నెల జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర స్వర్గీయ మాజీ సైనికుడు లుక్క శ్రీనివాస వర ప్రసాద్ కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణశీలా ఆదేశాల మేరకు వారి కార్యాలయ సిబ్బంది మునిపల్లె శ్రీనివాసరావులు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, ఏమినేని హరిబాబు, కృష్ణ కిషోర్, అబ్దుల్ రజాక్, రాయపూడి శ్రీనివాసరావు, కొలసాని వేణుగోపాల్, వెంకట కృష్ణా రెడ్డి, బోలగాని శ్రీనివాసరావు, బసివి రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

నేడు విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక పీజీఆర్ఎస్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు గిరిజనుల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెలా చివరి శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిస్కార వేది ద్వారా అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పీజీ ఆర్ఎస్‌లో విభిన్న ప్రతిభావంతులు గిరిజనులు తమ సమస్యల అర్జీలను కలెక్టర్‌కు అందజేసి సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు..

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : చేనేత కార్మికులు, సహనికార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కనిరించటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వెంటనే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘంనిరాష్ట్ర సహాయక కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమనియంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. ఇప్పటికే సహనికార సంఘాలు మూతపడే పరిస్థితికి వచ్చాయన్నారు. రూ. లక్షల్లో ఆప్కో బకాయిలుంటే కార్మికులకు ఉపాధి ఎలా చూపుతారన్నారు. చేనేత పరినిశ్రమ రక్షణకై చేనేత సంఘాల ఆధ్వర్యంలో జనవరి 4న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వనిహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీనిసభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, కె.వీరమోహననిరావు, ఏఐటీయూసీ నాయకుడు బండారు శ్రీనివాసనిరావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అన్నీటికి ఆటంకం

విశాలాంధ్ర - అమృతలూరు : బాల్య వివాహాలు బాలికల విద్య,రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తాయని సీడీపీవో లక్ష్మీనిదేవి అన్నారు. బాల్యనివివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు అధికారులు తమవంతు కృషినిచేయాలని కోరారు. బాల్య వివాహ వ్యతిరేక కరపత్రాలు ప్రదర్శించి ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దారు నెహ్రూబాబు, ఎంపీడీవో శేషమాంబ,నిఎంఈవో రమేష్‌బాబు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని "బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ" ఆధ్వర్యంలో మండలంలోని అల్లూరు, అలకాపురం గ్రామాల్లోని వివిధ చర్చిలలో పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ షేక్ ఫజుల్ రహమాన్, సెక్రటరీ శ్రీనివాస్ జి. స్వామి, కోశాధికారి గాదె శ్రీ హర్ష పాల్గొన్నారు. అలాగే పాస్టర్లు కిరణ్ కుమార్, మిక్కాయేలు, సామ్యూల్, ప్రకాశ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ షేక్ ఫజుల్ రహమాన్ మాట్లాడుతూ, సమాజంలో భక్తి భావం పెంపొందించడంతో పాటు ప్రజలకు పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

సర్వమానవాళి లోకరక్షకుడు ఏసుక్రీస్తు

విశాలాంధ్ర - రేపల్లె : సర్వ మానవాళికి లోక రక్షకుడు ఏసు క్రీస్తు అని ఐఆర్ఈఎఫ్ చర్చి బిషప్ డాక్టర్ ఇమ్మానియేలు రెబ్బా, ఇసుకపల్లి ఏఈఎల్‌సి చర్చ్ పాస్టర్ పుట్ట అబ్రహాం అన్నారు. గురువారం క్రిస్టమస్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఇసుకపల్లిలో గల ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చ్ నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ వీధులలో నేషనల్ మిషన్ కాంపౌండ్ యూత్ ఆధ్వర్యంలో క్యారల్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ అబ్రహాం దైవ సందేశం అందజేశారు. అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐఆర్ఇఎఫ్ చర్చి బిషప్ డాక్టర్ ఇమ్మానుయేల్ రెబ్బ ప్రసంగిస్తూ క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఆయన చూపిన ప్రేమ, కరుణ, దయ, గుణం, మార్గాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని ఆయన బైబుల్ సూక్తులను వివరించారు. ఈ సందర్భంగా పలు చర్చిలలో క్రిస్టమస్ పండుగను సంతోషకర వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని ఐఆర్ఈఎఫ్ చర్చి నందు బిషప్ డాక్టర్ రెబ్బ ఇమ్మానియేల్ జాన్ ప్రసాద్‌లు భక్తి గీతాలు పాడుతూ క్రీస్తు సందేశాన్ని దైవజనులకు అందించారు.ఐదవ వార్డులోని ఓలివల కొండ చర్చి.పలు క్రీస్తు దేవాలయాల్లో క్రైస్తవ సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులతో ప్రత్యేక ప్రార్థనలు భక్తి గీతాలు ఆలపించారు. నెల రోజులుగా పలు క్రీస్తు దేవాలయాల్లో జరుగుతున్న ప్రార్థనలు దైవ సందేశాలు క్రిస్మస్ పండుగ వేడుకలతో ఘనంగా ముగిశాయి. క్రైస్తవ సోదర సోదరీమణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రేపల్లె పట్టణ పరిసర ప్రాంతాల గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను భక్తి శ్రద్ధలతో క్రైస్తవ సోదర సోదరీమణులు కుటుంబ సభ్యులతో బంధువులతో ఆహ్లాదకర వాతావరణంలో క్రిస్టమస్ పండుగను వేడుకగా జరుపుకున్నారు.

కొల్లూరులో....

విశాలాంధ్ర-కొల్లూరు : క్రిస్మస్ పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరు మండలపరిధిలో అత్యంత ఘనంగా జరిగాయి. గురువారం క్రిస్మస్ పండుగను పునస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు చర్చిలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కొల్లూరులోని లూథరన్ చర్చి, తెలుగు బాప్టిస్టు చర్చి, రక్షణ సైన్యం చర్చిలతోపాటు, మండల పరిధిలోని పలు చర్చిలు, ప్రార్ధనా మంధిరాలు క్రైస్తవ మతస్తులతో కిటకిటలాడాయి. క్రిస్మస్ ప్రార్ధనలలో భాగంగా పాస్టర్లు క్రీస్తు జననం గురించి వివరించి భక్తులతో ప్రత్యేక ప్రార్ధనలు చేయించారు. ఏసు క్రీస్తు అనుసరించిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ ఐకమత్యంతో మెలగాలని సూచించారు.

మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయంలో....

విశాలాంధ్ర - రేపల్లె : ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయంలో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మోపిదేవి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నీవలేని నీ ఎదుటివారిని కూడా ప్రేమించవలెనని, సమాజంలో ప్రేమ, కరుణ, దయ, ఎల్లప్పుడూ ఉండాలని, అందరినీ ప్రేమించినప్పుడే మనం ప్రేమించబడతామని క్రీస్తు సందేశం మానవాళికి మార్గదర్శకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర్ల రాజారావు, బేతపూడి కోటేశ్వర రావు, కంచర్ల సజ్జనరావు, ఎం.జయరామయ్య సొంటి శ్రీనివాసరావు, బలరాం, కేసన రాంబాబు, దాసు తదితరులు పాల్గొన్నారు.

యద్ధపూడిలో...

విశాలాంధ్ర - యద్దనపూడి : క్రిస్మస్ పర్వదినంను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.పాస్టర్ సలగల శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని మానవాళిని, సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో విన్నకోట సురేష్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన బాపట్ల రూరల్ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు ఆహ్వానం మేరకు మరుప్రోలువారిపాలెం గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో జనసేన నాయకులు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్,పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జన్మదినం అంటేనే పంచి ఇచ్చే గుణం అన్నారు. సేవ చేయటం వలన ప్రజల గుండెల్లో నిలిచిపోగలమని అందుకే అఖండ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్, కొక్కిరాల రాజేంద్ర, పూల శ్రీనివాసరావు, సాయన రాంబాబు, ఈమని మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో....

విశాలాంధ్ర - సంతమాగులూరు : జీసస్ అంటేనే ప్రేమ, దయ, సేవ, ఐక్యత, మత సామరస్యానికి ప్రతిరూపం అని ఫాస్టర్ డాక్టర్ బీర్నీడి విక్టర్ జాషువా తెలిపారు. గురువారం క్రిస్మస్ సంబరాలు సంతమాగులూరు మండలం వ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఏల్చూరులోని హెబ్రోను ప్రార్థనా మందిరం, అగాపే, తెలుగు బాప్టిస్టు చర్చిలతో పాటు పాతమాగులూరు, సంతమాగులూరు, గురిజేపల్లి, బండివారిపాలెం, కామేపల్లిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేకులు కట్ చేయడం, పేదలకు దుస్తులు పంపిణీ, అన్నదానం వంటి కార్యక్రమాలు భారీ ఎత్తున చేపట్టారు.

నిజాంపట్నంలో...

విశాలాంధ్ర - నిజాంపట్నం : యేసు క్రీస్తు బోధనల స్ఫూర్తితో సమాజంలో ఐక్యత పెంపొందాలని టీడీపీ నేత అనగాని శివప్రసాద్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు.గురువారం నిజాంపట్నంలోని లైఫ్ వే ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులు అందజేశారు. పాస్టర్ జోసఫ్ క్రిస్మస్ పర్వదిన ప్రాముఖ్యతను వివరించి ప్రత్యేక సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, టీడీపీ నిజాంపట్నం టౌన్ అధ్యక్షుడు ఖాదర్ బాబు, టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, టీడీపీ నాయకులు నరసింహ మూర్తి, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడిలో...

విశాలాంధ్ర - యద్దనపూడి : క్రిస్మస్ పర్వదినంను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.పాస్టర్ సలగల శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని మానవాళిని, సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సీబీజెడ్ చర్చిలో ..

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలోని సీబీజెడ్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దైవ సేవకులు ప్రత్యేక ప్రార్థనా ఆశీర్వాదాలు ఇచ్చారు. అదేవిధంగా బాపట్ల నియోజకవర్గంలోని చర్చిలకు ఫలహారంగా అరటి గెలలు పంపిణీ చేశారు. క్రీస్తు బోధనలు తనకెంతో ఇష్టమని తన జీవితంలో అనసరిస్తున్నాని తెలిపారు.

నర్రావారిపాలెంలో....

విశాలాంధ్ర - కర్లపాలెం : క్రీస్తు జననం లోకానికి శుభదినం అని పెనూయేలు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ కాగిత దేవిడ్ తెలిపారు. మండలంలోని నర్రావారిపాలెంలో పెనూయేలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వాసులు క్రైస్తవ భక్తిగీతాలు ఆలపించారు. చిన్నారులు ప్రత్యేక గీతాలకు నృత్యాలు ఆలపించారు. అనంతరం ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగు పౌల్‌రెడ్డి, సంఘ పెద్దలు జక్రయ్య తదితరులున్నారు.

నగరంలో....

విశాలాంధ్ర - నగరం : క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని చర్చిల్లో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఆయా చర్చిల్లోని పాస్టర్లు క్రీస్తు జననంపై వాక్యోపదేశం చేసి క్రీస్తు బోధనల సారాంశం వివరించారు. ప్రతిరోజు ప్రార్థన చేసుకోవాలని పాపపు జీవితం వీడాలని కోరారు. అనంతరం ఫలహారం పంపిణీ చేశారు.

సంతోషాలను బహుకరించే ఉత్సవం క్రిస్మస్

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బాపట్ల పట్టణంలోని సీబీ జెడ్ చర్చ్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో ముఖ్య అతిథిగా పాల్గొని పాస్టర్లు, దైవజనులకు,ప్రజలకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ - శిరీష క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును ఆనందంగా జరుపుకోవాలన్నారు.అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో మీ సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్ అన్నారు. లోక రక్షకుడు, కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకం.అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశం అన్నారు. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని ఆచరించి చూపారు. ఏసుక్రీస్తు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని ఎమ్మెల్యే తెలిపారు.

ఇటలీలో అన్నం సతీష్ ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర - బాపట్ల : ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇటలీ దేశం వాటికన్ సిటీ రోమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.నియోజకవర్గంలో ప్రజలందరినీ క్రీస్తుఏసు ఆశీస్సులు ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు. క్రీస్తు మార్గం ఆచరణీయం అని బోధనలు పాటించాలని సూచించారు.

బాపట్ల అభివృద్ధికి ఎమ్మెల్యే వేగేశన విశేష కృషి

- టీడీపీ మండల ప్రధానకార్యదర్శి షేక్ బాజీ

విశాలాంధ్ర - కర్లపాలెం : బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రధమంగా కావాలసిన రహదారులను పర్యాటక ప్రాంతాల వైపు నిర్మిస్తూ నియోజకవర్గ పురోగతికి శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు పునాదులు వేస్తున్నారని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి తెలిపారు. ఈ సందర్భంగా బాజి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పాండురంగపురాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం, కర్లపాలెం పెదపులుగువారిపాలెం రహదారి నిర్మాణానికి 4.75 కోట్ల నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేసిన ఘనత ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకే దక్కిందన్నారు.ఏ నియోజకవర్గంలో అయితే రహదారులు బాగుంటాయో, ఆ నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతుందనడానికి నిదర్శనమని ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజల తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బాజి తెలిపారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర - కర్లపాలెం : కోడి పందెం స్థావరంపై కర్లపాలెం ఎస్సై రవీంద్ర తన సిబ్బందితో మెరుపుదాడి చేసి 16 మంది కోడిపందెంరాయుళ్లను అరెస్టు చేశారు. విస్వసనీయ సమాచారం మేరకు మండలంలోని పెదపులుగువారిపాలెం సమీపంలోని అడవిలో కోడిపందెం వేస్తున్నారని సమాచారం మేరకు దాడి చేసి 16 మంది పందెంరాయుళ్లను 6 పందెం కోళ్లను రూ. 14200 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసి చేస్తున్నామన్నారు.

తానా కృషి హర్షణీయం

విశాలాంధ్ర - నగరం : విద్యాభినివృద్ధికి తానా చేస్తున్న కృషి హర్షణీయం అని రోటరీ క్లబ్ జిల్లానిసభ్యుడు ఎంఎం సక్సేనా అన్నారు.నియోజకవర్గం పరిధిలోని భట్టిప్రోలు, నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం, రేపల్లె మండలాల పరినిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న సుమారు 2,700 మంది విద్యార్థులకునితానా(ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్‌నిఅందించారు. ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నగరం, రేపల్లె ఎంఈవోలు కోటేశ్వరరావు, సురేష్ పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడాది పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలునిసాధించేందుకు స్టడీ మెటీరియల్ ఉపయోగ పడుతుందన్నారు. తానా ఆర్థిక సహకారంతో యూటీఎఫ్ నాయకులు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందివ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంవీ సుబ్రహ్మణ్యం, హరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి,నిఇతర పాఠశాలల నుంచి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ఈనెల 20, 21 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్స్ షూటింగ్ పోటీల్లో ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎం. రోహిత్నాగసాయి మణికంఠ, బి. హరికృష్ణ జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మాచర్ల మోహనరావు తెలిపారు. నివిద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస రెడ్డినిలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల పరిషత్తు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం చేస్తే కలిగే ఉపయోగాలను వివరించారు. నిత్యం మనకు లభించే ఆవు పేడ, మూత్రంతో కషాయంనితయారు చేసుకొని వాడుకోవాలని సూచించారు. ఎంపీనిడీవో ఎస్. వి. రమణ, తహసీల్దారు శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

కొల్లిపర సహకార సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కొల్లిపర గ్రామ సహకార సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్ర మంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్ర సాద్‌తో కలిసి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొ న్నారు. పెమ్మసాని మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంకులో రూ.6 వేల కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, అందులో రూ.4800 కోట్లు నాబార్డ్ ద్వారా అందుతుండగా, మిగిలిన రూ.1500 కోట్లు ప్రజల నుంచి డిపాజిట్ల రూపేనా అందుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రైతులకు న్యాయం చేసిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని అన్నారు. డీసీసీబీ మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ రైతులు విరివిగా సహకార డీసీసీబీ అందిస్తున్న రుణాలను ఉపయోగించుకోవాలని అన్నారు. సభానంతరం పీఏసీఎస్ చైర్మన్ భీమవరపు చెనకోటి రెడ్డి, సభ్యులు భీమవరపు కిషోర్ రెడ్డి, పద్మజాతో డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ రామారావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు భీమవరపు కిషోర్ రెడ్డి, జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిన కూటమి శ్రేణులు

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : మాజీ ప్రధాని, అజాత శత్రువుగా దేశ రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఆయన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గుంటూరు లాడ్జి సెంటర్ నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీఎత్తున తరలివెళ్లారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావులు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అమరావతికి బయలుదేరిన బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. రాజధాని అమరావతిలో అటువంటి మహానేత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రానికి, అమరావతి భవిష్యత్తుకు గర్వకారణమని పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక వ్యక్తి కాదని, దేశానికి 'గుడ్ గవర్నెన్స్' అనే భావనను అందించిన గొప్ప దార్శనిక నాయకుడని అన్నారు.

వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు బీజేపీ నేతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : రాజధాని వెంకటపాలెంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి స్మృతివనం విగ్రహ ఆవిష్కరణ సభకు తాడేపల్లి నుంచి గుంటూరు జిల్లా కార్యవర్గసభ్యులు టంకశాల ఈశ్వర్ నాయుడు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లూరు శివ రామకృష్ణ, ఉపాధ్యక్షులు దూపుగుంట్ల వెంకట నాగ సురేష్ కుమార్, గట్ల శివ కొండారెడ్డి తదితరులు బయలుదేరి వెళ్లారు.

బహిరంగ సభ జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఐ శతాబ్ది ఉత్స వాల సందర్భంగా గుంటూరులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. సీపీఐ శత వార్షికోత్స వాల ముగింపు సందర్భంగా వారోత్సవాలు నిర్వహణలో భాగంగా గురువారం చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో సీపీఐ జెండాను కోట మాల్యాద్రి ఆవిష్కరిం చారు. అనంతరం సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్య దర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 26న గుంటూరు అశోక్ నగర్‌లో బహిరంగ సభ ఉదయం 10 గంటలకు జరుగు తుందని చెప్పారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ తదితరులు ముఖ్యఅతిధులుగా హాజరు కానున్నట్లు వెల్లడించారు. తొలుత గుంటూరు లాడ్జిసెం టర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తారని, జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తాడిత పీడిత ప్రజల కోసం అహర్నిశలు పోరాడి, కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడటమే భారత కమ్యూ నిస్టు పార్టీ లక్ష్యమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొ ని, స్వాతంత్ర్యం సిద్ధించేంతవరకు పోరాటం కొనసాగిం చిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఏఐటీయూసీ కార్మిక సంఘం ద్వారా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో కార్మికులను మమేకం చేసి స్వాతంత్ర్యం సిద్ధించేంత వరకు పోరాడి 44 కార్మిక చట్టాలను తెచ్చిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. రాజభరణాలు రద్దు, రాజ సంస్థానాలు విలీనం, బ్యాంకులు జాతీయకరణ చేపట్టేంత వరకు పోరాటాలు కొనసాగించి భూసంస్కరణ చట్టాలు తేవాలని దున్నేవానిదే భూమి అంటూ రాష్ట్రవ్యాప్తంగా చంద్ర రాజేశ్వరరావు సారధ్యంలో భూ పోరాటాలు కొనసాగించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచిపెట్టినట్లు గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్‌లుగా మార్చిందని విమర్శించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాలను 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని చెప్పారు. రైల్వే, బీఎస్ఎన్ ఎల్, విమానయానంతో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమను సైతం ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం చూడటం అత్యంత దుర్మార్గమన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులను దెబ్బకొట్టే విధంగా రైతాంగ మూడు నల్లచట్టాలను ప్రవేశపెట్టిందని విమర్శిం చారు. ఈ నల్లచట్టాలను తిప్పికొట్టేందుకు ఢిల్లీ నడివీధు లలో 545 రైతు సంఘాలు వంట వార్పు చేసుకుంటూ ఢిల్లీని అష్టదిగ్బంధనం చేస్తే ముక్కు నేల రాసిన మోదీ నేను చేసిన మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకుంటు న్నానని చెప్పి రద్దు చేయకుండా తాత్కాలికంగా ప్రక్కన పెట్టిన మహాఘనుడన్నారు. రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ కార్యదర్శి ఉయ్యూరు సీతారామయ్య, ఉయ్యూరు సాంబశివరావు, సింహాద్రి తాండవకృష్ణ, జమ్ముగాని వెంకటస్వామి, వై.శివయ్య, ఎల్.కోటేశ్వరరావు, ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 'సుపరిపాలన దినోత్సవం' సంద ర్భంగా నిర్వహించిన బహిరంగ సభ బందోబస్తును గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం స్వయంగా పర్యవేక్షించారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటపాలెం గ్రామంలో ఆయన దేశానికి అందించిన సుపరిపాలనకు గుర్తుగా 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజర య్యారు. ఈ సందర్భంగా 'సుపరిపాలన దినోత్సవం' పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన వీవీఐపీ, వీఐపీ అతిథుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పోలీస్ బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను ఎస్పీ క్షేత్రస్థాయిలో పర్యటించి స్వయంగా పరిశీలించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఏటీవీ రవికుమార్(ఎల్అండ్ఓ), హనుమంతు(ఏఆర్), తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, తెనాలి డీఎస్పీ జనార్దన్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ అలహరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను రోడ్డుపై నడిపించిన పోలీసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 18వ తేదీన తాడేపల్లి పట్టణం లోని అంజిరెడ్డి కాలనీ సమీపంలో అరటి తోటలో జరిగిన ఆటోడ్రైవర్ వెంకటేశ్వరరావు హత్య కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను తాడేపల్లి పోలీస్ స్టేషన్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు జనాలు చూస్తుండగా రోడ్డుపై బహిరంగంగా నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. నేరాలకు పాల్పడే వారికి చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందనే అంశంపై ప్రజల్లో అవ గాహన కల్పించే ఉద్దేశంతో నిందితులను పోలీస్ స్టేషన్ నుంచి నడిరోడ్డుపై నడిపిస్తూ న్యాయస్థానానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెనాలిలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తెనాలి : క్రీస్తు పుట్టుక ప్రపంచానికే రక్షణకరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెనాలి పట్టణం, పరిసర ప్రాంతాలు, నియోజకవర్గ గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలను రంగు రంగు విద్యుద్దీపాలతో అలంకరించి ప్రార్ధనలు నిర్వహించుకున్నారు. వివిధ గ్రామాల చర్చిల వద్ద నాటికలు, నాటకాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌లు కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకుని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకు న్నారు. తెనాలి టౌన్ చర్చి నందు విశేష ప్రార్ధనలు నిర్వహించి పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో విశేషంగా భక్తులు పాల్గొని ప్రార్ధనలు నిర్వహించుకున్నారు. బుధవారం రాత్రి నుండే భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వివిధ నాటకాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించా రు. తెనాలి చెంచుపేటలోని నిత్య సహాయమాత ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా గురుశ్రీ పాస్టర్ విచారణ కర్తలు స్లీవయ్య బుధవారం రాత్రి క్రీస్తు జన్మదిన ప్రార్ధనలు జరిపా రు. గురుశ్రీ పాస్టర్ విన్సెంట్ ఆంథోని, గురుశ్రీ పాస్టర్ విజయకుమార్ ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఉపదేశములు జోషి పాటల బృందం వారు కన్యస్త్రీలు మరియు దళ సభ్యులు విన్సెంట్ నేపాల్ సంఘం టీచర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా ఐతానగర్‌లో పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

దేశ రాజకీయాల్లో యుగ పురుషుడు వాజ్‌పేయి

ర్యాలీని ప్రారంభించిన ఉమాశంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారి వాజపేయి దేశ రాజకీయాల్లో ఒక యుగ పురుషుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుంటూరు తూర్పు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, అహల్యా ట్రస్ట్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ అన్నారు. వాజపేయి శత జయంతి సందర్భంగా వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజపేయి విగ్రహావిష్కరణలో భాగంగా గుంటూరు నాజ్ సెంటర్ నుండి వెంకటపాలెం, తుళ్లూరు మండలం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని డాక్టర్ ఉమా శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చేపట్టిన పలు సేవా కార్యక్రమాలలో భాగంగా అల్పాహార విందు చేపట్టారు. డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ వాజపేయి ఆశయాలు, రాజకీయ రంగంలో దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వాజపేయి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మస్తాన్‌వలి కార్యాలయంలో

క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- వట్టిచెరుకూరు : గుంటూరులోని మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ ప్రేమ, కరుణ, జాలి, క్షమించే గుణంతో పాటుగా సమాధానుడై ఉండాలని సూచించే పండుగ క్రిస్మస్ అని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో పండుగ జరుపుకుంటుంటే కొంతమంది మతోన్మాదులు పలు చోట్ల చర్చిలపై దాడులు, చర్చి ఫాదర్‌లను భయ భ్రాంతులకు గురిచేయడం, ప్రార్ధనలకు అంత రాయం కలిగించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి రక్షకుడిగా ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ కనీసం దీనిపై స్పందించకపోవడం శోచనీయ మని అన్నారు. మోషే, బుజ్జి, భాగ్యరాజు, రత్తయ్య, కిరణం, ఖలీల్, జానీ, ఇస్మాయిల్, గోల్డ్ జానీ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ అరుంధతి దేవి కన్నుమూత

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు: 1930 దశకంలో గాంధీ మహాత్ముని పిలుపుమేరకు ఉన్నవ లక్ష్మీనారాయణ లక్ష్మీబాయమ్మ, వావిలాల గోపాలకృష్ణయ్యతో పాటు స్వరాజ్యంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధురాలు ముప్పాళ్ళ అరుంధతి దేవి గురువారం తెల్లవారుజా మున స్థానిక పలకలూరు రోడ్డు సత్య మౌంట్ ఎడ్జ్ అపార్ట్మెంట్స్ స్వగృహములో కన్నుమూశారు. ఈ సందర్భంగా మనుమడు ప్రముఖ హైకోర్టు న్యాయవాది కవివరపు పట్టాభిరాముడు మాట్లాడుతూ విద్యావంతురాలైన అరుంధతి దేవి పెద్దబాలశిక్షతో పాటు రామాయణ భారత భాగవతాలను వల్లే వేసే వారిని చెప్పారు. ఎనిమిది మంది సంతానంతో 15 మంది మనుమళ్లు, 15 మంది మనుమరాళ్లతో అరుంధతి దేవి సంపూర్ణ జీవితం గడిపారని పట్టాభిరాముడు తెలియజేశారు.

మధ్యాహ్న భోజన నిర్వహణపై తహశీల్దార్ సంతృప్తి

విశాలాంధ్ర-తాడేపల్లి : తహశీల్దార్ డి.సీతారామయ్య పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే పదో తరగతి విద్యార్థులు మార్చి 16 నుంచి పరీక్షలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో విద్యా శక్తి, 100 రోజుల సంసిద్ధత కార్యక్రమం గురించి 10వ తరగతి ప్రతి సెక్షన్‌కు వెళ్లి విద్యార్థుల నుంచి పలు విష యాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లా డుతూ విద్యార్థులు ముస్తాబవడానికి అద్దాలు, దువ్వెనలు తాల్కం పౌడర్, నైల్ కట్టర్లు విడి విడిగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఏర్పాటు చేశామని, ఇతర ప్రభుత్వ పథకాలన్నీ పాఠశాలలో సుజావుగానే జరుగుతున్నాయని వివరించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - నగరం : నగరం, ధూళిపూడి ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాల్లో యోగా శిక్షణ ఇచ్చేందుకు అర్హత, ఆసక్తినిఉన్న అభ్యర్థులు ఈనెల 30న నగరం ఆయుర్వేద వైద్యశాలలో సంబంధిత పత్రాలతో హాజరు కావాలని వైద్యాధికారిణి మాధురి తెలిపారు. వైద్యశాలలో ఆమె మాట్లాడుతూ యోగాలో పీజీ, డిప్లొమాతో పాటు అనుభవం ఉన్న మహిళలు, పురుషులకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

విశాలాంధ్ర - అమృతలూరు : ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు హుస్సేన్ బాషా పేర్కొన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను వివరించారు. మండల సమాఖ్య కార్యాలనియంలో డ్వాక్రా మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏపీఎం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి

విశాలాంధ్ర - అమృతలూరు : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరునిశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవోలు వనజాక్షి, రమేష్‌బాబు అన్నారు. గోవాడ, పెదపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షించారు. చదువులో వెనుకబడిన విద్యానిర్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ఉత్తీర్ణత సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు.

వాటర్ ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకురండి

విశాలాంధ్ర - చుండూరు : మండలం వలివేరు ఎస్సీ కాలనీలోనితాగునీటి ఎద్దడిని నివా రించడానికి 2018లో సాంఘిక సంక్షేమ శాఖ నిధులతో రక్షిత నీటి ట్యాంకు నిర్మించి, కొంతమేర పైపులైన్ కూడానివేశారు. 10శాతం పనులు చేయాల్సి ఉండగా ప్రభుత్వం మార డంతో వైకాపా హయాంలో పట్టించు కోలేదు. అప్పటి నుంచి ట్యాంకు నిరుప యోగంగా మారింది. సమస్య అధికారునిలకు తెలిసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మహిళలకు ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన 3వ కుట్టు శిక్షణ శిబిరం ముగిసింది. శిక్షణ పొందిన మహిళకు కుట్టుమిషన్లు బొలిశెట్టి జయబాబు ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగటానికి కుట్టునిశిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రనిమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు బొలి శెట్టి శ్రీనివాసరావు, అసోనిసియేషన్ సభ్యులు దొంతు ఆదినారాయణ, బాపూజీ, పసుపులేటి శివరామప్రసాద్, నాగమణి పాల్గొన్నారు.

ఇంగ్లీష్ అక్షరాలపై క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల విద్యావనరుల కేంద్రంలో విద్యార్థునిలకు ఇంగ్లీష్ అక్షరాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఎంఈవో నీలం దేవ రాజ్ మాట్లాడుతూ విద్యానిర్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించటానికి క్విజ్ పోటీలు ఉప యోగపడతాయని తెలిపారు. ఈ పోటీలను టీ ఎంరావు ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యుడు రామకోటేశ్వరరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావుల పర్యవేక్షణలో నిర్వహించారు.

రేపు విభిన్న ప్రతిభావంతులకు స్పెషల్ గ్రీవెన్స్

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు: జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల ప్రకారం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెల 4వ శనివారం కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ హాలు నందు నిర్వహించబడుతుందని జిల్లా విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.